# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2024 SEPTEMBER | NO. 10


## THE HOLY BIBLE

**Please memorize this portion**

కీర్తనలు 56:1-10

1. దేవా, నన్ను కరుణింపుము మనుష్యులు నన్ను మింగవలెనని యున్నారు దినమెల్ల వారు పోరాడుచు నన్ను బాధించు చున్నారు.
2. అనేకులు గర్వించి నాతో పోరాడుచున్నారు దినమెల్ల నా కొరకు పొంచియున్నవారు నన్ను మింగవలెనని యున్నారు
3. నాకు భయము సంభవించు దినమున నిన్ను ఆశ్రయించుచున్నాను.
4. దేవుని బట్టి నేను ఆయన వాక్యమును కీర్తించెదను దేవునియందు నమ్మికయుంచి యున్నాను నేను భయపడను శరీరధారులు నన్నేమి చేయగలరు?
5. దినమెల్ల వారు నా మాటలు అపార్థము చేయు-దురు నాకు హాని చేయవలెనన్న తలంపులే వారికి నిత్యము పుట్టుచున్నవి.
6. వారు గుంపుకూడి పొంచియుందురు నా ప్రాణము తీయగోరుచు వారు నా అడుగు జాడలు కనిపెట్టు-దురు.
7. తాము చేయు దోషక్రియలచేత వారు తప్పించు-కొందురా? దేవా, కోపముచేత జనములను అణగగొట్టుము.
8. నా సంచారములను నీవు లెక్కించియున్నావు నా కన్నీళ్లు నీ బుడ్డిలో నుంచబడి యున్నవి అవి నీ కవిలెలో కనబడును గదా.
9. నేను మొఱ్ఱపెట్టు దినమున నా శత్రువులు వెనుకకు తిరుగుదురు. దేవుడు నా పక్షమున నున్నాడని నాకు తెలియును.
10. దేవుని బట్టి నేను ఆయన వాక్యమును కీర్తించెదను యెహోవాను బట్టి ఆయన వాక్యమును కీర్తించెదను.



# మీ శాపములను ఆశీర్వాదములుగా మార్చుకొనుము!

(ప్రధానసంఘమునకు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము)

... నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను మీ యెదుటను ఉంచి, భూమ్యాకాశములను మీ మీద సాక్ష్యులుగా పిలుచుచున్నాను. నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ఆయన ప్రమాణము చేసిన దేశములో మీరు నివసించునట్లు యెహోవాయే నీ ప్రాణమునకును నీ దీర్ఘాయుష్షుకును మూలమై యున్నాడు. కాబట్టి నీవును నీ సంతానమును బ్రదుకుచు, నీ ప్రాణమునకు మూలమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి....ద్వితీయోప.....30 : 19-20

మానవులందరిలో కనుగొనబడిన మూల మరియు సహజ సమస్య ఏమనగా మనమందరము దారితప్పిపోయాము. మనము నరహత్య, జారత్వము లేక దొంగతనము చేయకపోయి ఉండవచ్చును, అయితే మనమందరము ఒక ప్రత్యేకకమైన కార్యమును చేశాము. మనమందరము మన స్వంత మార్గములలో వెళ్లుచు, దేవుని నుండి దూరమై ఆయనకు వ్యతిరేకముగా పాపములు చేశాము. హీబ్రూ భాషలో ఈ విధమైన ప్రవర్తన ఏవన్‌గా పిలువబడినది, దీనిని ఇంగ్లీషులో ఇనిక్విటిగా అనువాదము చేశారు. ఇది ఇంక మొండియైన వ్యక్తిగా వివరించబడినది. మనలో ఉన్న ఈ స్వభావము దేవునికి వ్యతిరేకముగా ఉన్నది. ఇనిక్విటి మరియు అడామంట్ అను పదములు హీబ్రూ పదమైన ఏవన్‌కు పూర్తి అర్థమును తెలియజేయవు. ఏవన్ మన దోష ఫలితములు మరియు మన మొండి ఆలోచనలను కూడ కలుపుతుంది.

తరువాయి భాగము 3వ పేజిలో




## ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు


ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

REACHING NATIONS

## from your dearly beloved brother...







**మనము దీనదశలో ఉన్నప్పుడు ఆయన మనలను జ్ఞాపకము చేసికొనెను ఆయన కృప నిరంతరముండును- కీర్తనలు 136 : 23**

క్రీస్తునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క ఆశ్చర్యకరమైన నామములో మేము మీకు శుభములు తెలియజేయుచున్నాము. మేము మీ క్షేమముకొరకు ఆసక్తితో ప్రార్థనచేయుచున్నాము. ప్రభువైన దేవుడు మా కార్యక్రమములన్నిటిని, ఆగష్టు 2024, 9వ తేదినుండి 11వ తేదివరకు జరిగిన మా 56వ వార్షికోత్సవ కన్వెన్షన్ కార్యక్రమమును కూడ ఆశీర్వదించాడు, ఆ కార్యక్రమములో ఆయన నామము మహిమపరచబడినది.

మా ప్రధాన సంఘములోని అతి సమీపస్థులైన సహకారులుగా ఉన్న సహోదరి జెనోవా ఇలాన్‌గోవన్, మా పాస్టర్‌గారైన ఇ. కమల్ శాంసన్ తల్లిగారు 2024 జూలై 29వ తేదిన మహిమలో ప్రవేశించారు. ఆమె సమర్పణ కలిగిన వ్యక్తి మరియు ప్రధాన సంఘములో కష్టపడి పనిచేసినవారు. ఆమె కుటుంబ సభ్యుల కొరకు దయచేసి ప్రార్థించుము.



***Sister Jenova Elangovan***

భారీ వరదల కారణమున భారతదేశములోని నైరుతి రాష్ట్రమైన కేరళలోని వయనాడ్ అని పిలువబడిన స్థలములో కొండచరియలు విరిగిపడుట వలన సంభవించిన భయంకరమైన విపత్తును బట్టి మేము ఎంతగానో బాధపడ్డాము. అనేకమంది వారి ప్రియులను మరియు వస్తువులను పోగొట్టుకున్నారు. ప్రపంచమంతట ఉన్న మా స్నేహితులందరిని మేము వినయముతో వేడుకొనునది ఏమనగా వారు తిరిగి సహజ స్థితికి వచ్చునట్లు సహకారమును అందించుము.

భారతదేశములోని కేరళ రాష్ట్రములోనే పరిశుద్ధుడైన తోమా, మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు శిష్యుడు మొదటిసారిగా క్రీస్తు శకము 52వ సంవత్సరములో అడుగు పెట్టాడు. ఇక్కడనే మా మళయాళమ్ సంపాదకుడు, ఇవి. బెంజమిన్ మోజెస్, అతని సహకారుడు సహోదరుడు. మోహన్ కుమార్, మరియు మా ఇంగ్లీషు సంపాదకురాలు, సహోదరి సజిని చెరియన్ నివసిస్తారు. పరిశుద్ధుడైన తోమా చెన్నైలో హతసాక్షి అయ్యాడు, అక్కడనే మన ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు స్థాపించబడ్డాయి.



***Ev. Benjamin Moses***



***Bro. Mohan Kumar***



***Sis. Sajini Cherian***

మీకు తెలిసిన విధముగానే, ప్రతిధ్వనించు పిలుపులోనే ఒక ప్రత్యేకమైన విభాగముగా యౌవనులు మరియు పిల్లల కొరకు గ్లోబల్ విజన్‌గా తెలియబడినదానిని మేము స్థాపించాము. ప్రతిదినము, రాత్రి 10 గంటలకు ఖచ్చితముగా వారి వారి సమాయాల ప్రకారముగా ప్రతిధ్వనించు పిలుపులోని ప్రపంచ సభ్యులందరు ప్రార్థన కొరకై కూడి వచ్చెదరు. ఈ ప్రార్థన క్లుప్తముగానే ఉంటుంది అయితే శక్తివంతముగా ఉంటున్నది. మా ప్రభువైన దేవా, దయచేసి యౌవనులైన స్త్రీ, పురుషులను మరియు పిల్లలను ప్రపంచమంతట కాపాడుము, ప్రభువైన యేసు నామములో అడుగుచున్నాము. ఆమేన్!

### మా మిషన్ విధానము

**ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.**


HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

YOUTUBE CHANNEL
Echo of His Call



**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ☼ BIBLECOR - Postal Courses (3 languages) ☼ YouTube Ministry ☼ Online Courses ☼ Theological Correspondence Courses (2 languages) ☼ Church Planting ☼ Nehemiah Bible Colleges ☼ Gospel Printing Press ☼ Great Commission Partners ☼ St. Paul's Matriculation School ☼ Crusades ☼ Community Development

ఈ ప్రార్థనలో పాలుపంపులు పొందుటకు మీరు ఆహ్వానింపబడ్డారు మీరు ఎక్కడ ఉన్నప్పటికి పాలుపంపులు పొందుటకు ముందుకు రమ్ము.

ఈ ఉద్యమము మా ప్రధాన సంఘములో మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో ప్రత్యేకముగా యౌవనులమధ్య గొప్ప ఉజ్జీవమును రగిల్చినది. ప్రపంచమంతటిలో ఉన్న మా స్నేహితులనుండి మేము అనేక సాక్ష్యములను నిరంతరము పొందుకొనుచున్నాము. ఆగష్టు 11వతేది, మా ప్రధాన సంఘములో ఈ యౌవనస్థులకొరకు మేము కాన్ఫరెన్సును నిర్వహించాము. సమస్త మహిమ మరియు ఘనత మన ప్రభువైన యేసుక్రీస్తునకే చెల్లునుగాక.



*A conference held in the Main Church*

ఏది ఏమైనా, మేము ఆసక్తి మరియు సమర్పణతో ముందుకు వెళుచుండగా, మేము సవాళ్లను ఎదుర్కొనుచున్నాము. మా పలురకములై పరిచర్యలలోని కుటుంబ సభ్యులను సాతాను లక్ష్యము చేయుచున్నాడు, మాటలలో చెప్పలేని విధముగా శారీరక మరియు ఆర్థికపరమైన నిరాశలను కలిగించుచున్నాడు. ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలు ప్రస్తుతము ప్రాముఖ్యమైన ఆర్థిక ఒత్తిడిని అనుభవించుచున్నది, మరియు మేము మీ ఆసక్తితో కూడిన ప్రార్థనలను కోరుకొనుచున్నాము. దయచేసి రాత్రి 10 గంటలకు మీ ప్రార్థనలలో వీటిని జ్ఞాపకము చేసుకొనుము. ప్రపంచమంతట ఉన్న ప్రతిధ్వనించు పిలుపు పరిచర్య నాయకులు మరియు పనివారి క్షేమము కొరకు ప్రార్థించుము. ప్రపంచమంతట ఉన్న యౌవనస్థులు మరియు పిల్లలకొరకు మాత్రమే కాకుండ అదనముగా వీటికొరకు కూడ ప్రార్థించుము.

ప్రపంచమంతట ఉన్న సంఘములలో శక్తివంతమైన ఉజ్జీవము వచ్చి కష్టపడి దేవుని పని చేయునట్లు ప్రార్థించడమే మా గురియై ఉన్నది. డినామినేషన్ ఆటంకములను జయించి ఉజ్జీవము రావాలి.

మా హృదయపూర్వకముగా మేము మిమ్ములను ఎత్తిపట్టుకొనుచున్నాము మరియు మీతో చాలా దగ్గరి సహవాసమును కలిగియుండుటకు ప్రయాస-పడుచున్నాము. మమ్ములను సంప్రదించుటకు స్వేచ్ఛగా ముందుకు రమ్ము లేక ప్రతిధ్వనించు పిలుపు మా యూట్యూబ్ ఛానెల్‌యందు ప్రసారమవుచున్న 5 నిమిషముల వర్తమానములో పాలిభాగస్థులు కండి.

దేవుడు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించునుగాక.

ప్రేమ మరియు కృతజ్ఞతతో
క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

..... నా దోషశిక్ష నేను భరింపలేనంత గొప్పది! ఆదికాండము 4:13. ఈ సందర్భములో హీబ్రూ భాషలో, ఏవన్ అను పదము దోష శిక్షకు ఉపయోగించబడినది. ఈ పదము కయీను దోషము మరియు అతని దోషశిక్షను సూచిస్తుంది. విలాపవాక్యములు పుస్తకములో, ఏవన్ అను పదము ఈ అర్థములో 4వ అధ్యాయము 6 మరియు 13 వచనములలో ఉపయోగించబడినది.

నా జనుల కుమారి చేసిన దోషము సొదొమ పాపముకంటె అధికము ఎవరును దానిమీద చెయ్యి వేయకుండనే నిమిషములో ఆ పట్టణము పాడుచేయ-బడెను.... విలాపవాక్యములు 4:6

దానిలో నీతిమంతుల రక్తమును ఓడ్చిన దాని ప్రవక్తల పాపములనుబట్టియు దాని యాజకుల దోషమునుబట్టియు. విలాపవాక్యములు 4:13.

అనేక కుటుంబములలో దేవుని యొక్క శాపములను ప్రత్యక్షపరచబడుటను మేము చూస్తూ ఉన్నాము. గొప్ప పోరాటము, అపార్థము చేసుకొనుట మరియు క్రైస్తవ కుటుంబములలో కూడ గందరగోళము. ఇప్పుడు నేను ప్రభువైన దేవుడు అవిధేయులైన పిల్లలమీద ఉచ్చరించిన కొన్ని శాపములను తెలియ-జేస్తాను ( ద్వితియోప....28:20,21,22,27,28).

ద్వితియోప....28:20 నీవు నన్ను విడిచి చేసిన నీ దుష్కార్యములచేత నీవు హతము చేయబడి వేగముగా నశించువరకు, నీవు చేయబూనుకొను కార్యములన్నిటి విషయములోను యెహోవా శాపమును కలవరమును గద్దింపును నీ మీదికి తెప్పించును.

ద్వితియోప.... 28:21 నీవు స్వాధీనపరచు-కొనబోవు దేశములో నుండకుండ నిన్ను క్షీణింప జేయువరకు యెహోవా తెగులు నిన్ను వెంటాడును.

ద్వితియోప... 28:22 యెహోవా క్షయ-రోగముచేతను జ్వరములచేతను మంటచేతను మహాతాపముచేతను ఖడ్గముచేతను కంకి కాటుక చేతను బూజు చేతను నిన్ను కొట్టును, నీవు నశించువరకు అవి నిన్ను తరుమును.

ద్వితియోప... 28:27 యెహోవా ఐగుప్తు పుంటిచేతను మూలవ్యాధిచేతను కుష్టుచేతను గజ్జిచేతను నిన్ను బాధించును, నీవు వాటిని పోగొట్టుకొనజాల-కుందువు.

ద్వితియోప... 28:28 వెఱ్ఱితనముచేతను గ్రుడ్డితనము చేతను హృదయ విస్మయముచేతను యెహోవా నిన్ను బాధించును.

## I. శాపము యొక్క సూచనలు

సూచనల అన్వేషణ శాపము యొక్క సన్నిధిని సూచిస్తుంది, పలు పత్యక్షతలు చాలా స్పష్టముగా కనిపిస్తున్నాయి.

### 1. మానసిక నిరాశ:

లోతైన మానసిక నిరాశ అనే భావన జీవితములో ఓటములు మరియు వ్యతిరేకతలచేత భారము మోసుకొనుచున్న వ్యక్తులను అనేకసార్లు చుట్టుకొంటుంది. ఈ మానసిక భావన సహజ కార్యక్రమములలో పాలువంపులు పొందుటలో అసమర్థులవునట్లు చేస్తుంది, అసాధారణస్థితిలో జీవించుటకు వారిని నడిపిస్తుంది. అంతేకాకుండ, కొంతమంది వ్యక్తులు ఊహా లోకములోనికి, అసత్యానికి ప్రాముఖ్యత ఇచ్చుట అను విషయములలో లోతులలోనికి వెళ్లుదురు మరియు వారి మనస్సులలో వారి స్వంత కట్టు కథలకు వ్యతిరేకముగా యుద్ధములలో పాలుపంపులు పొందుకొనుచు ఉంటారు.

### 2. సోమరితనము:

ప్రోత్సాహక కార్యాచరణకు అనుకూలమైన పరిస్థితులు మరియు అబివృద్ధికి సమృద్ధికరముగా అవకాశములు ఉన్నప్పటికి, కొంతమంది సోమరితనముగానే ఉందురు. వారి సోమతనమును వారు బాహ్యపరమైన కారకములకు ఆరోపిస్తుంటారు అనగా ఇతరులను నిందించటము లేక వారి జీవితములలోని ప్రత్యేక సంఘటనలను తెలియజేస్తుంటారు, వారి దినములన్నిటను శాశ్వతమైన బద్ధక చక్రముతో జీవిస్తుంటారు.

### 3. ప్రత్యేకమైన వంశపారంపర్యమైన వ్యాధులు:

కొన్ని కుటుంబములలో, కొన్ని ప్రత్యేకమైన వ్యాధులు వారసత్వముగా వస్తుంటాయి లేక తరతరములు వంశపారంపర్యమైన సమస్యలు కొనసాగుచు ఉంటాయి. కుటుంబ వంశమును నొక్కి చెప్పే పునరావృత నమూనాను ఏర్పరస్తుంది.

### 4. గర్భస్రావము మరియు వంధ్యత్వము పునరావృతము అగుట:

ప్రక్కనే ఉన్న భూముల సాగులో అద్భుతమైన వ్యత్యాసము కనిపిస్తుంది, నాటడము మరియు సాగుకోసము ఖచ్చితముగా సిద్ధము చేయబడినప్పటికి. ఒక నేల సమృద్ధిగా పండుతుంది, ఇతర నేల అదే పరిస్థితులను మరియు సాగు పద్ధతులను పాటించినప్పటికి సమృద్ధికరమైన పంటను ఫలించుటలో విఫలత చెంది బీడు భూమిగా ఉంటుంది.

అదే విధముగా, కొంతమంది స్త్రీలు చక్కని శారీరక ఆరోగ్యమును కలిగియుంటారు, అయినప్పటికి వారు వివరించలేనివిధముగా పునరావృత గర్భస్రావములను ఎదుర్కొందురు. కొంతమంది ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నప్పటికి లేక వంశపారపర్యమైన అవకతవకలు ఉన్నప్పటికి పిల్లలకు జన్మను ఇస్తుంటారు అయితే కొందరు ఎటువంటి ప్రత్యేకమైన సమస్యలు కనిపించకపోయినప్పటికి గర్భమును ధరించుటకు కష్టపడుచుంటారు.

### 5. వివాహములో ఆలస్యము మరియు వివాహ బంధము తెగిపోవుట:

ఇంకా, వివాహములలో ఆలస్యము మరియు విడిపోయిన వివాహముల వంటి సమస్యలు కొంతమంది వ్యక్తులను తెగులువలె వెంటాడుచున్నాయి. వారి ఉత్తమ ప్రయత్నములు ఉన్నప్పటికి, కొంతమంది వివాహములేకుండ అలాగే ఉండిపోవుదురు, మరియు కొందరు భార్యభర్తలు సమాధానకరమైన సంబంధములను నిలుపుకొనలేక తుదకు విడాకులు తీసుకుంటారు. సహనము లేకపోవడము మరియు చట్టపరమైన జోక్యాన్ని కోరుకునే సుముఖత తరచుగా వ్యక్తిగత సమస్యలు మరియు చిత్తశుద్ధిలేని న్యాయవాదులచే ఆర్థిక దోపిడీకి దారితీస్తుంది.

### 6. పేదరికము మరియు ఓటములు నిలిచియుండుట:

నిలిచియున్న దార్రిద్యము మరియు నిరంతర ఓటములు కొంతమంది వ్యక్తులను బాధిస్తాయి, వీరికిగా వీరు కష్టము మరియు నిరాశ అనే చక్రములో పడిపోవుటను కనుగొందురు. ఈ కనికరము లేని చక్రము నిరాశకు నడిపిస్తుంది, జీవితమును అర్థములేనిదిగా మారుస్తుంది మరియు ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలలోనికి నడిపిస్తుంది. అదనముగా, కొంతమంది వ్యక్తులు దురదృష్టమును ఆకర్షించినట్లుగా కనిపిస్తారు, ఏలయనగా వారి జీవితములలో తరచు ప్రమాదములను ఎదుర్కొందురు.

## II. శాపము మానవజాతిమీద ఏ విధముగా ప్రభావము చూపించినది?

సామెతలు 26:2 ప్రకారము, .....హేతువులేని శాపము తగులకపోవును

ఈ సూచనలు శాపము యొక్క సన్నిధి పదునైన సూచికలుగా పనిచేస్తాయి, వ్యక్తుల జీవితములలోని అనేక కోణములలో వ్యతిరేకత మరియు బాధను ఇవి తెలియజేస్తాయి.

### 1. దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపించడము ద్వారా శాపములు ప్రత్యక్షమగును:

దేవుని శాపము మానవుని ఉనికి యొక్క ప్రారంభ దినములలో నుండే ఉన్నది.

తరువాయి భాగము 6వ పేజిలో

నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,
వెలచెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.
ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS
మీడియమ్: హింది /తమిళ్
Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969
గడచిన 55 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది
అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
Diploma in Theology
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ONLINE CLASSES ARE AVAILABLE ★

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1989

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## సెప్టెంబర్ 19 2024 నుండి 18 2024 అక్టోబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)



### ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

సెప్టెంబర్ 19. మా మాసపత్రికను 16 భాషలలో మా ముద్రణాయంత్రములోనే ముద్రించి మరియు ప్రచురించి మిషన్ ఫీల్డులకు పంపించుటకు మమ్ములను బలపరచినందుకు.

సెప్టెంబర్ 20. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్యయొక్క 5 నిమిషముల వర్తమానములకు సంబంధించిన సాక్ష్యములతో మమ్ములను ఆశీర్వదించినందుకు.

సెప్టెంబర్ 21. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులను ఆశీర్వదించి-నందుకు.

సెప్టెంబర్ 22. మా పరిచర్యను సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో ఆశీర్వదించి-నందుకు, వీరు ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక పరిచర్యకు సహకరిస్తున్నందుకు.

సెప్టెంబర్ 23. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో ఆదివారపు కార్యక్రమములో దేవుని వాక్యములోని శక్తిని బట్టి.

సెప్టెంబర్ 24. మా సువార్త ముద్రణాయంత్రము మరియు దాని నిరంతర కార్యక్రమము మరియు దానియొక్క ప్రభావవంతమైన పనివారిని బట్టి.

సెప్టెంబర్ 25. ఆగష్టు 2024 నెలలో మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు 56వ సంవత్సరములోనికి ప్రవేశించటమును ఆశీర్వదించినందుకు.

సెప్టెంబర్ 26. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల దేవుడు తన కనికరమును చూపినందుకు.

సెప్టెంబర్ 27. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అభివృద్ధిని బట్టి

సెప్టెంబర్ 28. పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను ప్రకటించుటలో సీనియర్ పాస్టర్ మరియు అతని సమర్పణను బట్టి.

సెప్టెంబర్ 29. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ఉద్యోగులు మరియు వారి కుటుంబముల కాపుదలను బట్టి

సెప్టెంబర్ 30. మా సంఘములో నూతన విశ్వాసులను ఆశీర్వదించినందుకు.

అక్టోబర్ 01. మిషన్ పనివారియొక్క గొప్ప సమర్పణను బట్టి

అక్టోబర్ 02. మా సీనియర్ పాస్టర్ శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ-సభ్యులను దేవుడు కాపాడుచు మరియు మంచి ఆరోగ్యముతో ఆశీర్వదించినందుకు.

అక్టోబర్ 03. ప్రస్తుత అకాడమిక్ సంవత్సరములో రెండవ సెమిస్టర్‌లోనికి మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు పవేశించడములో ఆశీర్వదించి-నందుకు.

### ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

అక్టోబర్ 04. మద్యానికి బానిసైన ప్రతి ఒక్కరు మరియు చెడు చేయుచున్న-వారందరు మారుమనస్సు పొందునట్లు

అక్టోబర్ 05. ప్రపంచములోని స్త్రీలు మరియు పిల్లల క్షేమము కొరకు

అక్టోబర్ 06, ప్రతిధ్వనించు పిలుపు యొక్క యౌవన మరియు బయటి పరిచర్యలకొరకు

అక్టోబర్ 07. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబికుల చక్కని ఆరోగ్యము కొరకు

అక్టోబర్ 08. భారతదేశములో సువార్త వినని వారిని సువార్త ద్వార దర్శించు విషయములో మమ్ములను బలపరచుటకు

అక్టోబర్ 09. మా సిన్హల మాసపత్రిక టీమ్ సభ్యురాలైన సహోదరి మంజుళ తన అనారోగ్య సమస్యలనుండి పూర్తిగా స్వస్థపరచబడునట్లు

అక్టోబర్ 10. భూమిమీద ఆయన రాజ్యమును కట్టుటకు కేంద్రీకృతమైన దర్శనములను మాకు ఇచ్చినందుకు

అక్టోబర్ 11. ఇటీవలి కొండచరియల ప్రమాదము నుండి దక్షిణ భారతదేశ-ములోని కేరళలోని వయానాడ్ ప్రాంతము తిరిగి సహజస్థితికి వచ్చునట్లు

అక్టోబర్ 12. మా భాగస్వాములు మరియు రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి

అక్టోబర్ 13. అన్ని దేశాల ఐక్యత మరియు సమాధానము కొరకు

అక్టోబర్ 14. మా సువార్త ముద్రణాయంత్ర ఆశీర్వాదము కొరకు

అక్టోబర్ 15. మా సువార్త విస్తరణలు మరియు ప్రపంచమంతట సువార్త ప్రకటన కొరకు

అక్టోబర్ 16. ప్రపంచములోని వివిధ ప్రదేశములలో నెలకొన్న ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చునట్లు

అక్టోబర్ 17. దారిద్ర్యరేఖ క్రింద ఉన్న ప్రజలు ఆర్థికముగా అభివృద్ధి చెందుట కొరకు

అక్టోబర్ 18. దేవుని పట్ల భయభక్తులు కలిగిన నాయకులతో ఆయన ప్రపంచమును ఆశీర్వదించునట్లు

4వ పేజి తరువాయి భాగము...

మన పితరులైన ఆదాము మరియు హవ్వల కాలములోనే ఏదేను తోటలో దేవుని అసంతృప్తితో అది ప్రవేశించినది. ఆదిలో ఆశీర్వదించబడినప్పటికి, వారి అవిధేయత మానవజీవితములోనికి శాపములు ప్రారంభము కావడానికి అది నడిపించినది.

ఒక ప్రత్యేకమైన చెట్టు తప్ప, తోటలోని ప్రతి చెట్టు యొక్క ఫలములను వారు ఆనందించుటకు అనుమతించబడ్డారు. ఏదిఏమైనా, సాతానుయొక్క ఆలోచనచేత, ప్రభువైన దేవుడు తినవద్దని చెప్పిన పండును వారు తిన్నారు. ఆదాము యొక్క ఈ అవిధేయత వారి మీదికి దేవుని శాపము వచ్చునట్లు చేసినది. ఈ సంఘటనను మనము ఆదికాండము 2:15వ వచనము-నుండి 3:24వ వచనము వరకు కనుగొనగలము.

యేసుక్రీస్తు మానవజాతి రక్షకుడని మనము లోకప్రజలకు ప్రకటిస్తాము. ఆయన పుట్టుక ఆయన మరణము మరియు పునరుత్థానమువలె ఆధారములతో కూడిన చారిత్రక సంఘటన. ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మన పాపములు క్షమించబడ్డాయి అని మనము ప్రకటించుదుము మరియు వ్యక్తులు దేవుని పిల్లలు అగుటకు ఆయనను అంగీకరించవలసియున్నది. ప్రారంభములో, ఒకరు దేవుని రాజ్యమును మరియు నీతిని వెదకాలి, అప్పుడు లోక ఆశీర్వాదములను దేవుడు అనుగ్రహిస్తాడు. నీతితోకూడిన జీవితము జీవించాలని మరియు అనేక విధములైన భక్తిహీనతకు సంబంధించిన క్రియలను విసర్జించాలని మేము నేర్పిస్తాము. ఈ దైవ వర్తమానమును మిలియన్ల ప్రజలు వినుచున్నప్పటికి, కొందరు మాత్రమే దానిని ఆచరించుచున్నారు, యేసుక్రీస్తును వారి స్వంతరక్షకుడిగా అంగీకరించు-చున్నారు, తండ్రియొక్కయు, కుమారునియొక్కయు మరియు పరిశుద్ధాత్మని యొక్కయు నామములో బాప్తిస్మము తీసుకొనుచు పరిశుద్ధాత్మచేత నడిపించ-బడుచున్నారు.

అదనముగా, క్రీస్తు బోధనలను క్రైస్తవులు పాటించాలని, ఆయన జీవిత విధానమును అనుకరించా-లని మరియు ఆయనను సేవించాలని మేము బోధించు-చున్నాము. మీరు విన్నప్పటికి, ఈ బోధనలను ఆచరణలో పెట్టె విషయములో ఎప్పటికిని ఆలస్యము చోటు చేసుకుంటున్నది. సంఘము అనేది పవిత్ర స్థలము అనగా సంఘముగా కూడుకొన్నప్పుడు ఆరాధన అనేది చాలా ప్రాముఖ్యముగా అక్కడ చోటుచేసుకోవాలి. ఆరాధనమీద మనస్సును ఉంచుకొని సంఘముగా కూడుకోవాలి, అపవిత్రమైన ఆలోచనలు మరియు అంతరంగిక ఆలోచనలను నివారించుకోవాలి. ఆరాధన అనుభవమునకు ఎటువంటి ఆటంకములు జరుగకుండ మీ మొబైల్ ఫోన్లను స్విచ్ఆఫ్ చేయాలి.

వస్త్రధారణ మరియు సంఘములో ప్రవర్తన

దయచేసి మిమ్ములను మీరు చక్కనైన వస్త్రధారణతో అలంకరించుకొనుడి, ఇతరులలో మీ వస్త్రధారణ ద్వారా చెడు తలంపులు వచ్చేవిదముగా వస్త్రములను ధరించుకొనవద్దు.

సరికాని సంబంధములకు దారితీసే చర్య-లకు దూరముగా ఉండుము.

పురుషులు స్త్రీలనుపోలి మీ వెంట్రుకలను పెంచుకోవద్దండి, అదేవిధముగా స్త్రీలుకూడ పురుషుల-వలె మీ వెంట్రుకలను చిన్నగా ఉంచుకొనవద్దు.

సంఘకార్యక్రమములకు సమయమునకు రమ్ము మరియు ముగింపు వరకు ఉండుము, నిర్వహించబడుచున్న కార్యక్రమముల పట్ల గౌరవమును చూపించుము.

ఈ చర్యలు ప్రభువునకు ప్రీతికరముగా ఉన్నాయి

ప్రసంగముపట్ల ఉండవలసిన వైఖరి:

కొంతమంది హితబోధను మెచ్చుకొనరు, గౌరవముతో కూడిన జీవిత విధానమునకు ప్రాధాన్యత ఇవ్వని సంఘములకు వారు ప్రాధాన్యతను ఇస్తారు.

అధిక సంఖ్యలో సభ్యులు ఉండే సంఘ-ములను కోరుకొందురు ఏలయనగా వారిని ఎవరు గుర్తించకుండ ఉండాలని మరియు తమ ఇష్ట ప్రకారముగా వారు జీవించుటకు కోరుకుందురు.

నీతినుండి దారి తప్పిపోవుటవలన కలుగు ఫలితములు.

నీతి మార్గదర్శకాలకు వ్యతిరేకముగా జీవించుట అనేది దేవుడు ఏవిధముగా తన అయిష్ట-మును నిలువుకోగలిగాడు అనే ప్రశ్నను లేవనెత్తుతుంది.

దారి తప్పిపోవు ఫలితముగా విస్తారమైన విశ్వాస నాయకులకు దార్శనికత, అద్భుత సంఘటనలు లేవు మరియు ప్రామాణికమైన ఆధ్యాత్మిక సంఘటనలను ఎదుర్కొనడము లేదు. విశ్వాసులము అని చెప్పుకొను అనేకమందిలో యథార్థమైన రక్షణ అనుభవము లేదు.

సంఘములలో నెలకొన్న పరిస్థితులు దైవ శిక్ష యొక్క ఫలితములను ప్రతిబింబింపజేస్తున్నాయి.

## 2. స్వతహాగా తెచ్చుకొన్న శాపములు:

సామెతలు 6.2 వ వచనములో నీ నోటి మాటలవలన నీవు చిక్కుబడియున్నావు అని వ్రాయ-బడియున్నది..... ఈ వచనము ఒకరి జీవితములో నోటి మాటలు ఎంతటి ప్రభావమును చూపిస్తాయో తెలియ-జేస్తున్నాయి.

ఎక్కువకాలము జీవించకూడదనుకోవడము లేదా ఆత్మహత్య గురించి ఆలోచించడము వంటి ప్రకటనలు హాస్యాస్పదముగా చేసినా లేదా ఇతరులను భయపెట్టినా తీవ్రమైన పరిణామాలను కలిగిస్తాయి.

అనేకమంది వ్యక్తులు అటువంటి మాటలను పలికిన తరువాత బాధకరముగా వారికి వారే మరణమును రుచిచూచారు.

కొన్ని కుటుంబములలో, భర్తలు భార్య వంట చేయు విషయమై అనగా సిద్ధపరచిన ఆహార నాణ్యతను గురించి విమర్శించవచ్చును, ఆహారము దహించివేసే పరిస్థితి వరకు కూడ విమర్శ వెళ్లవచ్చును, చివరకు అది వారి మరణమునకు కూడ దారితీయవచ్చును. ఈ విధముగా మాట్లాడు వ్యక్తులు ప్రాముఖ్యముగా గుర్తించ-వలసినదేమనగా వారి జీవిత కాలమును వారే నిర్ణయించుకొనుచున్నారు. అదేవిధముగా, కొంతమంది తలిదండ్రులు వారి పిల్లలను ఇరుగు పొరుగున ఉన్న పిల్లలతో పోల్చుతు, తమ పిల్లలను గాయపరచే విధముగా మాట్లాడుచు వారిని తక్కువచేసి మాట్లాడుచున్నారు. ఈ విధమైన ప్రవర్తన వారి పిల్లల విలువలపై ప్రభావము చూపడము మాత్రమే కాదు వ్యతిరేక ఫలితములను వారి జీవితములలో ఆహానిస్తాయి.

అపోస్తలుడైన పేతురు తన జీవితములో ఇటువంటి సంఘటనను ఎదుర్కొన్నాడు, ఇది మార్కు సువార్త 14:66-72వరకు ఉన్న వచనములలో వివరించ-బడినది. ప్రధానయాజకుడి ఇంటి ఆవరణములో, యేసుక్రీస్తుతో పాటు తన సహచరులను కూడ మూడు సార్లు తృణీకరించాడు. మూడవసారి తృణీకరిస్తున్న-ప్పుడు, పేతురు శపించడము మరియు ఒట్టుపెట్టు-కొనడము చేసి యేసును తృణీకరించాడు. ఈ నిర్లక్ష్య ప్రవర్తన శావమును తానే తెచ్చుకొనునట్లుగా ప్రాముఖ్యమైన ఫలితమును తీసుకొని వచ్చినది. తాను చేసిన పనులకు తరువాత పశ్చాత్తాపపడి ఎంతో దుఃఖపడి దానిని తెలియజేసినప్పటికి, పేతురు తెలియకుండానే తనపైకి తానే తన మాటల ఫలితమును కొని తెచ్చుకొన్నాడు.

మూడు రోజుల తరువాత అనగా స్త్రీలు యేసు సమాధిని దర్శించినప్పుడు జ్ఞానోదయమైన సంఘటన చోటుచేసుకున్నది, అదేమనగా ఈ స్త్రీలను దేవుని దూత కలిశాడు మరియు యేసు తిరిగి లేపబడ్డాడని మరియు ఆయన వారిని గలిలయలో కలుస్తానని ఆయన చెప్పినట్లు శిష్యులకు తెలియజేయమని ప్రత్యేకముగా పేతురునకు కూడ తెలియజేయుమని ఆ దూత వారితో చెప్పాడు (మార్కు 16:7). ఈ సంఘటన పేతురు మాటల పరిణామాలను ముఖ్యాంశముగా చూపిస్తుంది అదేమనగా పేతురు ఎంతమాత్రము యేసు శిష్యుడుగా గుర్తించబడలేదు. తన స్వంత మాటలు మరియు క్రియల ద్వార, పేతురు యేసుక్రీస్తు శిష్యుడిగా గుర్తించబడే భాగ్యమును కోల్పోయాడు.

తన విస్తారమైన కృప మరియు కనికరముచేత, యేసు పేతురును కలవడానికి గలిలయ సముద్రమునకు వెళ్లాడు మరియు అతనిని తన శిష్యునిగా తిరిగి చేసుకున్నాడు. యేసును మూడుసార్లు పేతురు తృణీకరించాడు, అందుకోసమే యేసు పేతురును మూడుసార్లు నీవు నన్ను ప్రేమించుచున్నావా? అని అడిగాడు (1 యోహాను 21 : 1-17). అవును ప్రభువా నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవు ఎరుగుదువు అని పేతురు చెప్పినప్పటికి, యేసు మూడు సార్లు ఈ ప్రశ్నను అడిగినప్పుడు అతడు బాధపడ్డాడు. ఏది ఏమైనా, పేతురు తనను మూడు సార్లు తృణీకరించడమును రద్దుచేసి తన ప్రేమను మూడు సార్లు చూపిస్తున్న దానిని అతడు గ్రహించలేకపోయాడు. దీనిని చేయుట ద్వార, యేసును మూడు సార్లు తృణీకరించుట అనే పాపమును ఒప్పుకొనేటట్లుగా చేసి తిరిగి తన శిష్యుడిగా ఉండునట్లు చేశాడు.

ఇశ్రాయేలు ప్రజలు యేసు బోధనలను విన్నారు గాని అతనిని అంగీకరించలేదు. యేసు పిలాతు ఎదుటికి తీసుకొనిరాబడినప్పుడు, అతడు ఆయనలో ఎటువంటి పాపమును కనుగొనలేకపోయాడు మరియు ఆయనను విడుదల చేయుటకు కోరుకొన్నాడు. ఏది ఏమైనా, ఆ కాలములో యూదులు, సిలువవేయుము అని కేకలువేశారు.... ఆయన రక్తము మా మీదను మరియు మా పిల్లలమీదను ఉండును గాక అని పలికారు (మత్తయి 27 : 22,25). వారి స్వంత మాటలవలన, యూదులు వారిమీదికి వారే శాపమును తెచ్చుకొన్నారు. ఒక తరములోనే రోమా సైన్యము యెరూషలేమును బంధించినట్లుగా చరిత్ర తెలియజేస్తుంది మరియు ఇప్పటికిని యూదులు ప్రపంచమంతట వ్యాపించియున్నారు.

## 3. జీవముగల దేవునికి సమానముగా విగ్రహములను చేయుట అనేది శాపమును ఆహ్వానిస్తుంది:

పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు, వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను, నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించును (నిర్గమకాండము 20:4-5).

జీవముగల దేవునితో విగ్రహములను సమానముగా చేయువారు దేవునికి శత్రువులు అవుతారని మనకు అర్థమవుతుంది. ఈ వ్యక్తులు ధైర్యముగా దేవుడిని తుచ్ఛమైన ప్రాణులతో పోల్చారు అనగా పాములు, కోతులు మరియు ఏనుగులవంటి రూపములతో. దేవతలకు దేవుడు, రాజుల రాజును మరియు సర్వశక్తిగల ప్రభువును తుచ్ఛమైన మరియు క్షయమైన వాటితో పోల్చడము ద్వార, దేవునికి కోపమును వారు రేపారు ఆ విధముగా వారు తమ పాపమును బట్టి మూడు మరియు నాలుగు తరములకు శాపమును తీర్పుగా ఆయననుండి పొందుకున్నారు.

ఇంక వివరముగా నన్ను వివరించనియ్యండి. పూలమాల వేసి నాయకుడిని గౌరవించాలని నీవు కోరుకొన్నప్పుడు, నీవు ఆ పూలమాలను కోతి రూపము మీద వేస్తావా? అలా చేసినట్లయితే నీవు ఎవరినైతే గౌరవించాలని కోరుకున్నావో వారిని నీవు అగౌరవపరుస్తావు. దయచేసి దీనిని యోచించుము. బైబిల్ మనకు సూచించునదేమనగా, కాబట్టి, ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా ఉండుము 1 కొరింథీ.... 10:14. ఈ దైవ ఆజ్ఞను నిర్లక్షము చేయడము ద్వార సందేహము లేకుండ శాపములు మీ మీదికి వస్తాయి. దీనిని యోచించి ఒక నిర్ణయమును తీసుకొనుము.

## 4. మీ తలిదండ్రులను సన్మానించుటను మీరు నిర్లక్ష్యము చేసినట్లయితే, మీరు శాపములను పొందుకొందురు:

నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. (నిర్గమకాండము 20:12). తలిదండ్రులను గౌరవించడములో విఫలమైనట్లయితే ఈ లోకములో మీ జీవిత కాలమును అది తగ్గిస్తుందని ఈ వచనము తెలియజేస్తుంది. దీర్ఘాయుష్మంతులు అవుదురని దేవుడు చెప్పినప్పుడు, ఆయన మనమీద సంతృప్తికరమైన ధన ఆశీర్వాదములను, మంచి ఆరోగ్యమును, సమాధానకరమైన కుటుంబమును, సమాధానముగల మనస్సును అనుగ్రహించును అని అర్థము. ఈ ఆశీర్వాదములతో మాత్రమే మనము నిజముగా దీర్ఘాయుష్మంతులుగా జీవించుదుము మరియు జీవితమును ముగించుదుము.

**ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము**

**మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.**

**పన్ను మినహాయింపు**

**పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.**

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ప్రభువు ఆశ్చర్యకార్యములను చేశాడు!

దక్షిణభారతదేశములోని పట్టణమైన ఊటినందు చివరి దిన మీటింగ్‌కి నేను సిద్ధపడుచున్నప్పుడు, వెల్లూరునుండి నా స్నేహితుడి భార్యనుండి నేను బాధతోకూడిన ఫోన్‌కాల్‌ను పొందుకున్నాను. ఆమె ఏడుస్తు నాకు ఈ విధముగా తెలియజేసినది, ప్రియ సహోదరుడా, నా భర్తయైన శ్రీ. సామ్యేల్ జయశీలన్ గుండెనొప్పిని అనుభవించు-చుండటము వలన హాస్పటల్‌లో అడ్మిట్ చేశాము. గుండె చికిత్స ఇప్పటికే ఒకసారి చేయబడినది, మరొక చికిత్సకు అతడు చాలా బలహీనముగా ఉన్నాడు. దయచేసి ఇక్కడికి త్వరగా రమ్ము.

ఆ రోజురాత్రే, నేను వెల్లూరుకు బయలుదేరాను మరియు చికిత్సకు సిద్ధపడిన అనగా ఆపరేషన్ థియేటర్‌కు తీసుకొని వెళ్లే సమయములో నా స్నేహితుడిని కనుగొనుటకు నేను హాస్పటల్‌కు సమీపించాను. ఎంతో బాధపడి, నేను అతని తలమీద చేతులుంచి ఈ విధముగా ప్రార్థించాను, ఓ ప్రభువా, నా స్నేహితుడు ఈ సమయములో శస్త్ర చికిత్స ద్వార వెళ్లకుండ సహాయము చేయుమని ప్రార్థించాను. మరియు ఆశ్చర్యకరమైన స్వస్థతను అనుగ్రహించుమని ప్రార్థించాను. వైద్యులు నా స్నేహితుడి విషయమై అనుమానమును మరియు నిరుత్సాహమును తెలియజేసే మాటలను తెలియజేసినప్పటికి, నేను నా విశ్వాసమందు స్థిరముగా నిలిచియున్నాను. ఆపరేషన్ థియేటర్‌లోనికి తీసుకొని వెళ్లేంతవరకు నేను అతని కుటుంబ సభ్యులతో కలసి నా స్నేహితుడి ప్రక్కనే ఉన్నాను, కుటుంబ సభ్యులు ఆశను కోల్పోయారు.

నేను ఆపరేషన్ థియేటర్ బయట నిలిచియున్నప్పుడు, నేను ఆసక్తితో ఆయనయందు నా విశ్వాసమును ఉంచి ప్రార్థించాను. ఒక గంట తరువాత, వైద్యుడు థియేటర్ నుండి బయటికి వచ్చాడు అప్పుడు నేను ఎంతో ఆసక్తితో, డాక్టరుగారు నా సహోదరుడు ఎలా ఉన్నాడు అని అడిగాను. నేను ఆశ్చర్యపోయే విధముగా నాకు అతడు ఇచ్చిన ఉత్తరమేమనగా, శస్త్ర చికిత్స చేయవలసిన అవసరము లేదు తెలిపాడు. బలహీనమైన కవాటము ఉన్నది అయితే దానిని మందుల ద్వార బాగుచేయవచ్చును అని చెప్పారు. దేవుడు నా ప్రార్థనలను ఆలకించి శస్త్ర చికిత్స లేకుండ నా స్నేహితుడికి స్వస్థతను అనుగ్రహించాడు.

దేవునికి మహిమకలుగునుగాక, ఆయన నిరంతరము మన జీవితములలో కూడ అటువంటి ఆశ్చర్యకార్యములను చేయును.

---

నేటి తరము వృద్ధాప్యములో వారి తలిదండ్రులను జాగ్రత్తగా చూసుకొను ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చేయుచున్నారు, మరియు వారిని ఆశీర్వాద-ముగా చూడకుండ భారముగా వారిని ఎంచుతున్నారు. తత్ఫలితముగా, అనేకమంది వృద్ధులు వృద్ధాశ్రమములకు బహిష్కరించబడుటను వారికి వారు కనుగొనుచున్నారు, విలాసవంతమైన సౌకర్యములు తమ గృహములలో ఉన్నప్పటికి వారు ఇష్టపడటము లేదు. తలిదండ్రులు మరియు వారి పిల్లల మధ్య పోరాటములు లేవనెత్తడము అనేది అసాధరణ ఏమి కాదు, ప్రత్యేకముగా ఆత్మ సంబంధమైన విషయాలకు వచ్చేసరికి, వృద్ధాప్యములో ఉన్నటువంటి తలిదండ్రులు విద్య లేకపోవుట ద్వార యౌవనస్థుల కోరికలను గ్రహించుటలో విఫలమవు-చుంటారు. అనమ్మతులు లేక ఆటంకములు ఉన్నప్పటికి, యౌవనులైనటువంటివారు తమ తలి-దండ్రులను చూసుకొనే బాధ్యత కలిగినవారు, వారిపట్ల ప్రేమను మరియు గౌరవమును కనబరచవలసిన వారైయున్నారు. ఈ కర్తవ్యమును నిర్లక్ష్యము చేయుట ద్వార ఒకని జీవితములో ఆశీర్వాదమును పోగొట్టుకొనునట్లు చేస్తుంది.

## 5. దేవుని ఆలయమునకు వ్యతిరేకముగా పనిచేయుట శాపమును ఆహ్వానిస్తుంది:

దేవుని ఆలయమును ఎవడైనను పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును.... 1 కొరింథీ... 3:17. యూదులకైనను, గ్రీసు దేశస్థుల-కైనను, దేవుని సంఘమునకైనను అభ్యంతరము కలుగజేయకుడి. 1 కొరింథీ... 10:32.

సంఘమును గురించిన సిద్ధాంతములు చాలా లోతైనవి మరియు పూర్తి అర్థాలతో కూడుకొనినవి. పరిశుద్ధుడైన పౌలు ఈ విధముగా చెప్పడము ద్వార దీనిని తెలియజేశాడు, ఇది గొప్ప మర్మము... ఎఫెసీ... 5:32. ఎఫెసీయులు 5:26-27 వరకు ఈ విధముగా వ్రాయబడినది, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధ-పరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను... ఈ ఉద్దేశము కొరకే క్రీస్తు తనను తాను అర్పించుకున్నాడు. యేసే ఈ విధముగా ప్రకటించాడు,......నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను. మత్తయి 16:18. ప్రభువైన దేవుడు సంఘము పట్ల కలిగియున్న అధిక ప్రేమను ఇది తెలియజేస్తుంది, తన స్వంత రక్తమును చిందించుట అనేదే సాక్ష్యముగా ఉన్నది. కాబట్టి సంఘమును పాడుచేయుటకు ప్రయత్నించువారిని శిక్షించకుండ ఆయన ఎంతమాత్రము వదలిపెట్టడు అని ఇది తెలియజేస్తుంది.

అయితే కొందరు దేవుని సంఘమును గురించి చెడుగా మాట్లాడుదురు, కొంతమంది ప్రజలు సంఘ ఆస్తిని దోచుకొందురు మరియు కొందరు సంఘ సిద్ధాంతములను తక్కువ చేసి మాట్లాడుదురు మరియు కఠినముగా విమర్శించుదురు. దేవుని కొరకు ఆత్మలను సంపాదించుటకు కష్టపడి పనిచేయు కొంతమంది దేవుని పిల్లలు ఉన్నారు. అయితే కొంతమంది చెడ్డవారు వారి సంఘములో ప్రవేశించి నూతన విశ్వాసులను తికమక చేస్తారు మరియు వేరే సంఘమును స్థాపించుటకు వారిని సంఘములోనుండి బయటకు నడిపించుదురు. అటువంటి ప్రజలు దేవుడిని సేవించలేరు, బదులుగా, వారు ఆత్మలను నాశనము చేయుదురు. పేరు సంపాదించుకొనుటకు వారి సంఘమును గురించి అబద్ధపు సమాచారమును వ్యాపింపజేయుటకు కొంతమంది ప్రజలు ఎంత-మాత్రము వెనుకంజ వేయరు.

దేవుడు అటువంటి పరిహాసకులను ఓర్చుకోనడు. ఆయన నిశ్చయముగా ఈ విధముగా చెప్పును, .....అప్పుడు నేను మిమ్ములను ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును మత్తయి 7:23 ఎంత క్రూరముగా ఉంటుంది అది!

ఇట్లు, తన సంఘమును ఎదిరించు ఎవరినైనా దేవుడు శిక్షించును మరియు ఆయనను సేవించుటకు పిలువబడిన అభిషేకించబడిన దేవుని సేవకులకు ఎవరు ఇబ్బంది కలుగజేసిన ఆయన విడిచిపెట్టడు. శిక్ష నిరంతరము నిలిచియుండును, మరియు శాపములు ఒక తరమునుండి మరొక తరమునకు కూడ అన్వయించబడును. ఇది ప్రపంచ చరిత్రలో మరియు బైబిల్ చరిత్రలో నిరూపించబడినది.

ఇక్కడ కొన్ని ఉదాహరణలు:

1. గెహాజి ప్రవక్తయైన ఎలీషాగారి సేవకుడు. సిరియా సైన్యాధిపతియైన నయమానును అతని కుష్ఠరోగమునుండి విడిపించు బాధ్యతను ఎలీషాగారు కలిగియున్నారు. ఏది ఏమైనా, ఈ సందర్భములో గెహాజి తన యజమానుడిని నయమాను నుండి తన ఇష్ట ప్రకారము బహుమతులు తీసుకొని మోసపుచ్చాడు, దీని కారణమున, అతడు కుష్ఠరోగముతో శపించబడ్డాడు మరియు దేవుని సన్నిధిని విడువ వలసి వచ్చినది. శాపము అతని సంతతి కూడ పొందుకున్నది. ఈ సంఘటన 2వ రాజులు 5:20-27 వచనములలో వ్రాయబడియున్నది.

2. అననీయ మరియు సప్పీరా ప్రభువు పనికి ఇచ్చు ఉద్దేశముతో పొలమును అమ్మారు. ఏది ఏమైనా, వారు పేతురు దగ్గర సత్యమును దాచి పెట్టారు, మరియు వారు అకస్మాత్తుగా మరణమును ఎదుర్కొన్నారు (అపొస్తలుల కార్యములు 5:1-10).

దేవుడు వ్యక్తులమీద, ప్రభుత్వములమీద మరియు మోసపుచ్చిన రాజ్యములపై కూడ మరియు క్రీస్తు సంఘమునకు మరియు ఆయన సేవకులకు వ్యతిరేకముగా నడుచుకొనినవారిమీద నాశనమును తీసుకొనివచ్చాడు. దేవుని మందను కాయవలసిన నిజ సేవకులకు ఎవరైతే హాని చేయుచు, బాధను కలుగజేయుచున్నారో, వారు ఖచ్చితముగా ఆయన శిక్షను ఎదుర్కొందురు.

పరిచర్యలో నా వ్యక్తిగత అనుభవమునందు, నేను పైన చెప్పిన వాటికి సాక్షిగా ఉన్నాను. పరిచర్యలోని నా తొలి దినములలో, కొంతమంది వ్యక్తులు ఫలితము అనుభవించకుండ నన్ను నిందించవచ్చును అని విశ్వసించారు. వారు నా ప్రభుత్వ కార్యాలయములోనికి ప్రవేశించారు, అనవసరమైన ఫిర్యాదులను ఇచ్చారు, నాపై అధికారులతో నా గురించి చెడుగా చెప్పారు. వారు నా మీదికి వ్రేళ్లను చూపించి, నా గురించి మరియు పరిచర్యను గురించి అసత్యమును ప్రచురించారు, ఈ విధముగా గొప్ప బాధను నాకు వారు కలుగజేశారు. ఏది ఏమైనా, దేవుడు నాప్రక్కన నిలిచి వారికి పతనమును ఫలితముగా తీసుకొనివచ్చాడు. కొంతమంది ఇప్పుడు వీధులలో పిచ్చివారుగా తిరుగుచున్నారు, ఇతరులు ఎవరు లేని పరిస్థితిలోనికి వెళ్లారు మరియు వారి సంతతిలో అనేకులు అవయవలోపాలు కలిగి దానిని అనుభవించుచున్నారు.

ఇటీవల, ప్రస్తుతము మా ప్రార్థనా గది దగ్గర నివసించుచున్న కొంతమంది వ్యక్తులు ఇబ్బందిని కలుగజేయడానికి మరియు నాకు మానసిక బాధను కలుగజేయడానికి ప్రయత్నించారు, కొందరు శారీరక దౌర్జన్యానికి కూడ పాల్పడడానికి ప్రయత్నించారు.

మేము సంఘముగా కూడుకొను ప్రదేశము ముందు నేను నా వాహనమును నిలుపుటను చూచుటకు వారు భరించలేకపోయారు. ఇబ్బంది కలుగజేయు వారి ప్రవర్తనను బట్టి, దేవుని పనికి ఉపయోగపడుతున్న చిన్న బస్సును తక్కువ ధరకు అమ్మివేయవలసి వచ్చినది. ఏది ఏమైనా, ఆ వ్యక్తులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధించబడి త్వరగా చనిపోయారు. కొందరు వారి కుటుంబములోనే గొడవలు సంభవించడము వలన వారు వారి గృహములను విడిచిపెట్టి మరొకచోటికి పారిపోయారు. ఉమ్మడిగా ఉన్న పెద్ద కుటుంబ సభ్యులు అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు మరియు ఎదురుదెబ్బలు తిన్నారు మరియు వారు వారి ఆస్తులను తక్కువ ధరకు అమ్ముకొని ఆ ప్రదేశము నుండి వెళ్లిపోయారు. ఒకప్పుడు కలిసి ఉన్న కుటుంబము ఇప్పుడు చెదరిపోయారు అనగా కుటుంబములోని సభ్యులు ఒక్కొక్కరు ఒక్కొక్క స్థలమునకు ఆ పట్టణములోని వివిధ భాగములకు వెళ్లారు. ఫలితముగా, ప్రస్తుతము మా పరిచర్యను ఇక్కడ వ్యతిరేకించేవారు ఎవరు లేరు. దీనికి కారకులు ఎవరు, మరియు దీనికి గల కారణము ఏమిటి?

దయచేసి వీటిపై ప్రతిబింబించండి.

## శాపమునుండి ఆశీర్వాదమునకు మారుటలో ఏడు ఆజ్ఞలు: 7

1. యేసుక్రీస్తుయందు మీ విశ్వాసమును ఒప్పు-కొనుము మరియు ఆయన నీ కొరకు చేసిన అర్పణను గుర్తించుము.
2. మారుమనస్సు పొందుము, మీ మొండితన మరియు పాపపు మార్గములను విడిచిపెట్టుము మరియు బాప్తిస్మము పొందుకొనుము.
3. మీయెడల తప్పిదము చేసినవారిని క్షమించుము.
4. సాతాను ప్రభావములనుండి పూర్తిగా దూరముగా ఉండుము మరియు విగ్రహారాధనతో సంబంధము ఉన్న ప్రతిదానికి దూరముగా ఉండుము.
5. యేసుక్రీస్తుచేత ఇవ్వబడిన క్షమాపణయందు విశ్వాసముంచుము మరియు ఆయనపై పూర్తిగా ఆధారపడుము. ఆయన క్షమాపణను వెదకుము మరియు ఆయన రక్తము నుండి విడుదలను వెదకుము.
6. ఎక్కడైతే ప్రజలు యేసుక్రీస్తును ఆత్మతో మరియు సత్యముతో ఆరాధిస్తారో అక్కడి కార్యక్రమములకు హాజరుకమ్ము. మీ ఇంటికి దగ్గరగా ఉన్న సంఘమును మీరు ఎన్నుకొనుము. యేసుక్రీస్తుతో సంబంధము కలిగియుండుము మరియు సంఘముతో మరియు కాపరితో సహవాసమును కలిగియుండుము.
7. నిత్యము బైబిల్ చదవడము మరియు ప్రార్థన ద్వారా, ప్రభువైన యేసుక్రీస్తును అనేక విధాలుగా సేవించుము.

*******

**చదువరులారా, శ్రద్ధతో గమనించండి!**
**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్ర!**

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA

PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in

Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th SEPTEMBER, 2024

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**

P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by S. Sam Selva Raj from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by S. Sam Selva Raj at Echo of His Call Printers, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: S. Sam Selva Raj.